# మాబడి

**పిల్లల పత్రిక**

**SCHOOL MAGAZINE**

**MONTHLY**

*SEPTEMBER'19*


గురుపూజోత్సవం


'మాబడి' మాసపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం


'Hand Writing' పై శిక్షణా కార్యక్రమం


'పార్థీనియం' మొక్కలపై అవగాహన


'జలసంరక్షణ' పై వ్యాస రచన పోటీ


పుస్తక ప్రదర్శన


పిల్లలకు ఆరోగ్య పరీక్షలు




**జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం -ప్రచురణలు**

# ప్రముఖుల సందేశం



"నేలకొండపల్లి మండలం లోని ZPHS రాజేశ్వరపురం పాఠశాల వారు ప్రారంభించిన ONLINE మాసపత్రిక "మాబడి" విద్యార్థినీవిద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఒక పాఠశాల నుండి మాస పత్రిక విడుదల చేయడం ఎంతో గర్వకారణం. ఈ పత్రిక ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుంది."

– **శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి, MLA పాలేరు.**



"ZPHS రాజేశ్వరపురం పాఠశాల వారు విడుదల చేసిన 'మాబడి' మాస పత్రిక లో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన విషయాలను చక్కగా వివరించారు. ఇందులో పిల్లల భాగస్వామ్యం వుండటం మన ప్రభుత్వ పాఠశాలలకే గర్వకారణం. పిల్లల పఠనాశక్తి పెంచేదిగా వుంది."

– **శ్రీ పి.మదన్ మోహన్, DEO ఖమ్మం.**



మా వూరి బడి నుండి "మాబడి" అనే మాసపత్రిక విడుదల కావడం మా ఊరికెంతో గర్వకారణం. దీనికోసం కృషిచేస్తున్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు. కాబట్టి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయడం చెప్పుకోదగ్గ విషయం.

– **శ్రీ దండా పుల్లయ్య గారు, సర్పంచ్ రాజేశ్వరపురం.**

# మాబడి

పిల్లల పత్రిక

**SCHOOL MAGAZINE**


సంపుటి : 1 | మాసపత్రిక | సంచిక : 2

పేజీలు :

వెల : ఉచితం


## సంపాదకులు








**ఆకు (ఆదిత్య కుమార్),** స్కూల్ అసిస్టెంట్

జి.ప.ఉ.పా. రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా.


## గౌరవ సంపాదకులు






సి. హెచ్.లత,ప్రధానోపాధ్యాయురాలు,

జి.ప.ఉ.పా. రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

వి.వేణుగోపాల్ రాజు,స్కూల్ అసిస్టెంట్,

జి.ప.ఉ.పా. రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా


*Best compliments from*

సర్పంచ్.శ్రీ.దండా పుల్లయ్య గారు మరియు SMC చైర్మన్ వై.నాగేశ్వర రావు గారు


జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం -ప్రచురణలు

# లోపలి పేజీల్లో

ఈ పుస్తకంలో ఏముంటాయో మీకు ముందే తెలిసిపోయింది కదా! అదేనండి గత సంచిక చదివారు కదా! అలాగే ఈ సెప్టెంబర్ సంచికను కూడా చదవండి. అభిప్రాయాలు పంపండి.

ఈసారి ఇంకొన్ని కొత్త శీర్షికలను చేర్చడం జరిగింది. కొత్త అంశాలకోసమైన పుస్తకాన్ని మొత్తం ఒక్కసారైనా తిరగేస్తారనే విశ్వాసంతో ఇక్కడ ఏమీ తెలియజేయడం లేదు.

అయినా దీనిలో మీకు ఆసక్తి కల్గించే అంశాలు, మీకు తెలియని అంశాలు, మీకు ప్రేరణ నిచ్చే అంశాలు ఎన్నో ఉంటాయి.

అంతేకాదండోయ్!రాబోయే పత్రికలకు మీరూ రచనలు పంపవచ్చు.

ఇది మీ పత్రిక. మీ కోసమే రాయబడుతున్న పత్రిక.

నెల నెలా పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారని ఆశిస్తూ....

**ఇక చదవండి.....**

# సంపాదకీయం

## హలో ఫ్రెండ్స్!

బావున్నారా! ఆగష్టు నెలలో మనందరం ఏంతో ఉత్సాహంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నాం కదూ! రకరకాల ప్రోగ్రామ్స్ జరుపుకున్నాం కదా! వాటన్నింటి నుండి మనం ఎంతో నేర్చుకున్నాం. అలాగే ఈ పత్రిక నుండి కూడా కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటారు. అందుకే ఈ చిన్ని పుస్తకాన్ని మీరు తప్పక చదవాలి.

అంత కొత్త విషయాలు ఏముంటాయో అని అనుకోకండి. చదివిన తర్వాత కదా మనకు తెలిసేది. మన బడులలోని పిల్లలు చాలా మంది నూతిలోని కప్పల వలె వుంటున్నారు. వారికి అదే ప్రపంచం. అటువంటి వారందరికీ బయటి ప్రపంచ జ్ఞానాన్ని కొంతైనా తెలియచేయటానికి ప్రయత్నం చేస్తున్నాను. అందుకే అందరూ తప్పక చదవండి. నచ్చిన వాటి గురించి, నచ్చని వాటి గురించి అందరితో చర్చించండి. అలా చేయడం వలన మీకు ఏంతో మంది ఫ్రెండ్స్ అవుతారు.

అన్నట్టూ, మరచిపోయాను. ఈ నెలలోనే కదా కులమత భేదాలు మరచి దేశమంతా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ 'వినాయక చవితి'. మీరందరూ పర్యావరణానికి హాని కల్గించని వాటితో తయారయ్యే విగ్రహాలనే వాడతారని ఆశిస్తున్నాను.

అలాగే ఈ నెలలోనే కదా... "గురుపూజోత్సవం". అంటే ఏమిటో గుర్తొచ్చిందా!

**गुरुब्रहमा गुरुर्विष्णु गुर्रुदेवो महेश्वरः**
**गुरु साक्षात परब्रहमा तस्मै श्रीगुरवे नमः**

అదేమిటీ పైనంతా తెలుగులో రాసి, ఒక్కసారిగా హిందీలో రాశారేంటీ అనుకుంటున్నారా! ఏమీ లేదండీ అలాగైనా కొంత హిందీ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారని నా ఆశ. అది సరే ఇంతకీ దాని అర్థం తెలుసా! మన గురువులు మనకు దైవంతో సమానం. వారికి మనం జీవితాంతం ఋణపడి వుంటాం.

అటువంటి మహోన్నతమైన మన గురువులను స్మరించుకోవడం కోసం, గురువుగా పనిచేసి రాష్ట్రపతి అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని అనగా సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం గా దేశమంతటా జరుపుకుంటున్నాం. మీరూ మీ గురువులకు తగిన గౌరవాన్ని ఇవ్వండి. ఆ రోజు మీ గురువులను కూడా పూజించుకోండి.

ఈ పత్రికలో కూడా గురువు గురించి ప్రత్యేక వ్యాసం రాయడం జరిగింది. తప్పక చదవండి. గురువు యొక్క గొప్పదనాన్ని తెలుసుకోండి.

అలాగే ఈ నెల 7 వ తేదీన మన దేశ చరిత్రలో అద్భుతం జరుగబోతోంది. అదేనండీ! చంద్రయాన్ – 2 చంద్రుని దక్షిణ ధృవం పై దిగుతుంది. ఇది మనకెంతో గర్వకారణం.

అంతే కాదండోయ్! విషాదచాయలూ ఉన్నాయి. 1967 సెప్టెంబర్ 4న మన దేశంలోని మహారాష్ట్రలో గల కొయ్నా డాం దగ్గర జరిగిన భూకంపం (6.5 రెక్టర్ స్కేలు) వలన 200 మంది చనిపోయారు.

ఇలా చెప్పుకుంటూ పోతే సెప్టెంబర్ నెలలో ఎన్నో అద్భుతాలు, విషాదచాయలూ ఉన్నాయి.

ఫ్రెండ్స్ మీకు ఇవన్నీ చెప్పి చెప్పి బోరుకొట్టించానా! ఇక చదవండి.

ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకు రావడంలో సహాయ పడిన శ్రేయోభిలాషులకు, రచయితలకు జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

మీకు ఎంతో కొంత ఉపయోగపడుతుందనే నమ్మకంతో..........

మీ





# గుడి లాంటి మా బడి గురించి ...



హాయ్ ఫ్రెండ్స్,

అందరికీ నమస్కారములు. గత నెలలో మా బడి నుండి మా స్టాఫ్ మరియు పిల్లల భాగస్వామ్యం తో మీ అందరి కోసం విడుదలైన 'మాబడి' మ్యాగజైన్ కి విశేష స్పందన లభించినందుకు చాలా సంతోషంగా వుంది . ఎంతో మంది ఫోన్ల ద్వారా, మెసేజ్ ల ద్వారా వారి స్పందనలు తెలియజేసారు.వారందరికీ మా స్టాఫ్ మరియు పిల్లల తరపున కృతజ్ఞతలు. ఆ ఉత్సాహంతో ఇక రెండవ సంచికను ఇంకా చక్కగా మీ అభిరుచులకు తగినట్టుగా తీర్చిదిద్దారు. మీ అమూల్యమైన సలహాలు సూచనల కోసం ఎదురుచూస్తున్నాం. మీ అభిరుచులకు అనుగుణంగా మా పత్రికను తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాను.

ఇక పోతే మా బడి గురించి...

మాది ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. మా బడిలో ప్రతి నెలా రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంటాము.

మా బడిలో 6 నుండి 10 తరగతుల వరకు తెలుగు మీడియం మరియు 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం వున్నాయి. ప్రతి సంవత్సరం 10వ తరగతి లో 95% పైగా ఉత్తీర్ణత సాధిస్తున్నాం.

పుస్తక పఠనం వలన పిల్లలలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ సంచికను ప్రారంభించాము. మీ అందరి సహకారంతో ఈ మాస పత్రికను ఇంకా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నాను.

మీ ఆదరణ కోసం ఎదురుచూస్తూ........ మీ **లత**



నీ ప్రవర్తన పది మందికి మార్గదర్శకంగా వుండాలి.
పది మంది విమర్శించకుండా మసలుకో...

\- సర్వేపల్లి రాధాకృష్ణన్

# వింత ప్రపంచం




సేకరణ:
జి.కావ్య, 10వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం జిల్లా.


## అమ్మో! ఎంత భయంకరమైనవో కదా ............

ఈ జగత్తులో మనిషి "నేను దేనికీ భయపడను" అని పైకి చెప్పినా, ప్రతి మనిషి జీవితంలో ఏదో ఒక సందర్భంలో భయపడతాడు. ఈ సృష్టిలో కొన్నింటికి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. వీటి వలన మనిషి భయపడుతున్నాడు. అదెలాగో చదవండి....

బాక్స్ జెల్లీ ఫిష్ జాతులు చాలా ఉన్నాయి, అవి అన్నీ ప్రమాదకరమైనవే. ఐతే సముద్ర కందిరీగ అనే బాక్స్ జెల్లీ ఫిష్ అతి ఘోరమైన రకం. ఈ పారదర్శక సముద్ర జీవి భూమిపై అత్యంత విషపూరిత జంతువు. బాక్స్ జెల్లీ ఫిష్ లు మనల్ని కుడితే, మనం వెంటనే చనిపోయే అవకాశం చాలా ఉంది. చనిపోక పోయినా, చాలా కాలం భరించలేనంత నొప్పి ఉంటుంది. బాక్స్ జెల్లీ ఫిష్ ని సముద్ర "sucker punch" గా పిలుస్తారు. పారదర్శకంగా ఉంటాయి కాబట్టి విషం లోపలికి వెళ్ళేంత వరకు కూడా దాని ముల్లు మనకు కనపడదు..







ఈ చిన్న తేలు ఆకట్టుకునే విధంగా కనిపించదు మరియు ప్రతి సంవత్సరం చనిపోయే వారిలో ఈ తేలు (స్కార్పియన్స్) ఫలితంగా చనిపోయే వారు సుమారు మూడు వంతుల మంది ఉంటున్నారు. ముఖ్యంగా పిల్లలు చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మీరు జీవించి ఉన్నా ఆ బాధను కాసేపు కూడా తట్టుకోలేరు. దీనిని "Palestine yellow scorpion" అని , "Israeli yellow scorpion" అనీ, "Omdurman scorpion" అనీ, "Naqab desert scorpion" అనీ రకరకాల పేర్లతో పిలుస్తారు.

ప్రపంచంలోని వెన్నెముక గల జీవులలో అత్యంత విష పూరితమైన జంతువులలో ఉబ్బు చేప (Puffer Fish) ఒకటి. వీటి కాలేయం వంటి అంతర్గత అవయాలలో , చర్మం పైన టెట్రోడోటోక్సిన్ (tetrodotoxin) అనే అత్యంత విష పూరిత మైన పదార్థం ఉంటుంది. వీటిని తింటే అది మన శరీరం లోనికి పోయి చనిపోయే ప్రమాదం ఉంది. ఐతే చైనా లాంటి కొన్ని దేశాల్లో వీటిని వండడానికి ప్రత్యేక శిక్షణ పొందిన వంటవాళ్లు ఉంటారు. ఎందుకంటే వారికి వీటిలో ఏ భాగం ప్రమాదమో, ఏ భాగం ప్రమాదం కాదో శిక్షణలో నేర్పుతారు. వీటితో తయారుచేసిన సూపు ఫుగు చిరి (*fugu chiri*)ని తాగి చాలా మంది చనిపోయారు. కారణం దాని తయారీలో జాగ్రత్తలు తీసుకోకపోవడమే.



**వీటిని చదవండి........**

1. 100న రావు కొడుకు 10000000
2. ↔ డాబాగ వుంది.




సేకరించినవారు : బి.నవ్య,9వ తరగతి.


మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా, చేతిలో వున్నా భవిష్యత్తుకై శ్రమించు... - సర్వేపల్లి రాధాకృష్ణన్

# నేనెవరో తెలుసా!




ఆకు(ఆదిత్య కుమార్), SA
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.

**డియర్ ఫ్రెండ్స్!**
**ఈ శీర్షికలో ప్రతి నెల ఒక మూలకం తన గురించిన ఆసక్తి కర విషయాలను మనతో పంచుకుంటుంది. వాటిలో కొన్ని మనకు తెలిసినవి ఉండవచ్చేమో! కానీ తెలియనివి ఇంకొన్ని ఉండవచ్చుగా! చదివితేనే కదా తెలిసేది. కాబట్టి మీరు చదివి మీ అభిప్రాయాలు చెప్పండి.**

హాయ్ ఫ్రెండ్స్! నేను మీకు ఉపయోగపడే నెంబర్ 2 మూలకాన్ని. అదేనండీ! హీలియం ని. నా పరమాణు సంఖ్య 2. మూలకాల పట్టికలో 1 వ పీరియడ్ కు, 18 వ గ్రూపునకు చెందిన దాన్ని. నాకు జడత్వం ఎక్కువ. అందుకే నన్ను జడవాయువు అని కూడా అంటారు. నన్ను ఇంగ్లీష్ అక్షరం 'He' తో సూచిస్తారు. అదేంటీ ! 'He' అంటే 'అతడు' అని అర్థం కదా! నీ పేరు అలా వుందేంటీ అనుకుంటున్నారా? నా పేరు లో మొదటి అక్షరం 'H' తో వేరే వాళ్లకు పేరు పెట్టారు కదా! నాకు నచ్చాలే. అందుకే నాకు 'He' అని పెట్టారు. నాకూ చాలా విలువ వుందండీ. సూర్యకాంతికి కారణం నేనే. నేను మీకు చాలా రకాలుగా ఉపయోగపడుతుంటాను. అదెలా అంటారా! చదవండి. మీకే తెలుస్తుంది.

నేను జడవాయువుల్లో మొదటిదాన్ని. సాధారణంగా నేను వాయు రూపంలో వుంటాను. నాకు రంగు, రుచి, వాసన లేవు.

## నన్ను (హీలియం ను) కనుగొన్నది "గుంటూరు"లోనే




1868లో ఆగస్టు 18వ తేదీన పియర్ జాన్సన్ అనే ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు గుంటూరులో సూర్యగ్రహణం పరిశోధన సమయంలో సూర్యుడి చుట్టూ ఒక క్రొత్త పసుపు రంగు స్పెక్ట్రమ్ లైన్‌ను కనుగొన్నాడు. అదే నా స్పెక్ట్రం లైన్. ఈ గ్రహణం అనూహ్యంగా అసాధారణంగా దాదాపు 10 నిమిషాల సేపు ఉంది. ఆ రోజు ప్రముఖ శాస్త్రవేత్త పియర్ జాన్సన్ కూడా గుంటూరులోనే ఉన్నాడు. ప్రస్తుతం ఆర్ అగ్రహారంగా అందరూ పిలిచే రామచంద్రాపుర అగ్రహారం అనే ప్రాంతంలోని ఒక చెరువు గట్టు మీద నుంచి ఈ సూర్యగ్రహణాన్ని తిలకించాడు. ఈ సూర్య గ్రహణాన్ని చూసిన తర్వాతే ఆయన నా (హీలియం వాయువు) గురించి తన ప్రతిపాదనను ప్రపంచానికి తెలియజేశాడు. నార్మన్ లాక్యర్ అనే మరో శాస్త్రవేత్త ఇదే గ్రహణాన్ని పరిశీలిస్తూ "హీలియం" అనే క్రొత్త పేరు ప్రతిపాదించాడు. వీరిద్దరూ నన్ను(హీలియాన్ని) కనుగొన్నవారిగా గుర్తింపు పొందారు.

నేను హాని చేయని (non-toxic), తటస్థమైన (*inert*) *ఒకే అణువు కలిగిన* (monatomic) రసాయన మూలకాన్ని. నా మరిగే ఉష్ణోగ్రత మరియు ద్రవీభవన ఉష్ణోగ్రత అన్ని మూలకాల కన్నా అతి తక్కువ. నేను అన్ని పరిస్థితుల్లోనూ వాయువుగానే ఉండటం నా ప్రత్యేకత.

కొద్ది మోతాదులో నన్ను పీల్చినట్లయితే మనిషి మాటలోని గరుకుదనంలో (timbre and quality) కొంత తాత్కాలికమైన మార్పు వస్తుంది. క్వాంటమ్ మెకానిక్స్ అధ్యయనం చేసే శాస్త్రవేత్తలకు నా ద్రవరూపపు లక్షణాలు చాలా ఉపయోగకరమైనవి. ముఖ్యంగా సూపర్ ఫ్లూయిడిటీ (super fluidity) అధ్యయనంలోనూ, అబ్సల్యూట్ జీరో (*absolute zero*) వద్ద పదార్థపు లక్షణాలను అధ్యయనం చేసే అతివాహకత (*superconductivity*) పరిశోధనలలోనూ నేను ఎంతో ఉపయోగపడతాను. విశ్వంలో అత్యధికంగా లభించే రెండవ పదార్థాన్ని. ఈ విశ్వంలో నేను మహా విస్ఫోటనం (*Big Bang*) సమయంలో అధికంగా ఏర్పడ్డాను. అంతే గాకుండా నక్షత్రాలలో హైడ్రోజన్ మూలకం న్యూక్లియర్ ఫ్యూషన్ కారణంగా హీలియంగా మారాను.

**ఎగిరే గాలిపటం విద్యార్థి ఐతే, ఆధారమైన దారం గురువు**


అన్నట్టూ మరచిపోయాను. మీ శరీర భాగాలను ఎక్స్ రే, స్కానింగ్ ల ద్వారా ఎలా చూస్తారో,మమ్మల్ని వర్ణపటాల ద్వారా అలా చూస్తారు. నా ఫోటోలను చూడండి.



హీలియం వర్ణపటరేఖలు





ఎలక్ట్రాన్ షెల్



స్ఫటిక నిర్మాణం

## ఆవర్తన పట్టికలో నా స్థానం:




## మీ నిత్య జీవితంలో నేను:

**నన్ను నిత్య జీవితంలో ఎక్కడెక్కడ ఎలా వాడతారో చూడండి.**





- నన్ను (హీలియం) అధికంగా క్రయోజెనిక్స్ (*cryogenics*) సాంకేతికతలోను,
- సముద్రపు లోతులలో శ్వాసపీల్చడానికి వాడే పరికరాల్లో (Deep-sea breathing systems),
- అతివాహక అయస్కాంతాలను చల్లగా చేయడానికి,
- హీలియం డేటింగ్ ప్రక్రియలోను,
- ఎయిర్ షిప్ (*airships*) లను తేలికగా చేయడానికి వాడుతారు.
- బెలూన్లను ఉబ్బించడానికి,
- ఆర్క్ వెల్డింగ్ (*arc welding*),
- సిలికాన్ వేఫర్స్ (*silicon wafers*) తయారీ వంటివి.

ఇంకా అనేక పారిశ్రామిక వినియోగాలున్నాయి.

మీ హీలియం

## మీకు తెలుసా!







**చీమ ఎంత ఎత్తు నుంచి పడినా దానికి దెబ్బ తగలదు. ఎందుకు?**

జవాబు: ఏదైనా వస్తువు కింద పడినప్పుడు పగిలిపోవడానికి, జీవులకు దెబ్బ తగలడానికి కారణం పడడానికి ముందు, పడిన తర్వాత వాటి ద్రవ్యవేగం(momentum)లో మార్పే. ద్రవ్యవేగం అంటే ఆ వస్తు ద్రవ్యరాశి, వేగాలను గుణిస్తే వచ్చేది. ఎత్తు నుంచి కిందకి పడే వస్తు ద్రవ్యవేగం అంతకంతకు పెరిగిపోతూ ఉంటుంది. ఆ వస్తువు భూమిని తాకగానే అంతటి వేగమూ శూన్యం కావడం వల్ల, అంతే ద్రవ్యవేగంతో సమానమైన శక్తి ఏర్పడి ఆ వస్తువుపై వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఉదాహరణకు ఒక వస్తువు 20 మీటర్ల ఎత్తు నుంచి పడిపోతూ 2 సెకన్లలో నేలను తాకిందనుకుందాం. ఈ ప్రయాణంలో అది సుమారు గంటకు 72 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఆ వేగాన్ని, దాని ద్రవ్యరాశితో గుణిస్తే దానిలో ఏర్పడే ద్రవ్యవేగం తెలుస్తుంది. చీమల ద్రవ్యరాశి చాలా తక్కువ కావడం వల్ల తక్కువ ద్రవ్యవేగంలోనే అవి కింద పడతాయి. అంటే కింద పడిన చీమపై కలిగే శక్తి ప్రభావం కూడా తక్కువే. మనుషుల్లాంటి బరువైన జీవులు కింద పడితే ద్రవ్యవేగం ప్రభావం ఎక్కువై గాయాలు ఏర్పడుతాయి.

# నింపండి –గెలవండి 2

ఈ శీర్షిక కేవలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే. 6 నుండి 10 వ తరగతి చదివే వారు మాత్రమే అర్హులు. మీరు చేయవలసిందల్లా క్రింది పజిల్ ను మీ స్వదస్తూరితో నింపి, మీ పేరు, తరగతి, స్కూల్ పేరు, ఊరు రాసి మీ పాఠశాల ఉపాధ్యాయుని ద్వారా మాకు ప్రతినెలా 27 వ తేదీ వరకు అందేలా పంపాలి. సరైన జవాబు రాసిన వారికి 100 రూపాయల బహుమతి ఇవ్వబడును. ఒక్కరి కంటే ఎక్కువ మంది సరైన జవాబు రాస్తే లాటరీ ద్వారా విజేతను ఎంపిక చేస్తాం. మరెందుకు ఆలస్యం.. పుస్తకం, పెన్ను తీసుకొని నింపండి...గెలవండి....

## నింపండి గెలవండి



జి.మాణిక్య రావు

**బహుమతి 100 రూపాయలు**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | 3 | ■ | 4 | | 5 | | ■ |
| | ■ | ■ | 6 | 7 | | | ■ | ■ | | ■ | 8 |
| | ■ | 9 | ■ | | ■ | ■ | 10 | | ■ | ■ | |
| 11 | | | | ■ | ■ | 12 | ■ | ■ | 13 | | |
| | ■ | ■ | ■ | ■ | 14 | | | ■ | | ■ | ■ |
| 15 | | 16 | ■ | 17 | ■ | | ■ | ■ | 18 | 19 | |
| ■ | ■ | | ■ | ■ | 20 | ■ | 21 | | ■ | | ■ |
| ■ | 22 | | | ■ | | ■ | | ■ | 23 | | |
| 24 | ■ | ■ | ■ | 25 | | | | ■ | ■ | | ■ |
| 26 | | 27 | | ■ | | ■ | ■ | 28 | ■ | | ■ |
| | ■ | | ■ | 29 | | ■ | 30 | ■ | 31 | ■ | 32 |
| | ■ | | ■ | | ■ | 33 | | | | | |

### నిలువు

1. అతి +అంతము ఏ సంధి? (6)   2. ఋషి (2)   3. జలుబు(2)

5. శీతాకాలంలో జమ్మూ కాశ్మీర్ రాజధాని.( 2)

7. ఉభయచరాల్లో డింభకం ___విక్రియ ద్వారా ప్రౌఢదశకు చేరుతుంది (2)

8. రాసేందుకు వాడేది ఆంగ్లంలో (3)   9. వరి పొట్టు (2)

12. 'मंदिर' का पर्यायवाची शब्द (3)   13. 'పాపము' ఆంగ్లంలో (3)

16. లేఖ (3)   19.Rarely వ్యతిరేక పదం ఆంగ్లంలో(5)

20. మన రాష్ట్ర రాజధాని (5)

21. ___ కి దగ్గరలోనున్న త్రయంబకేశ్వర్ గోదావరి నదికి జన్మస్థానం (3)

24. కవి సార్వభౌముడు (4)   27. చెట్టు(3)

29. కంచే __ మేసినట్లుంది (2)   30. నువ్వు, ___ మంచి మిత్రులం (2)

31.ఒక పుణ్యక్షేత్రం(2)   32. రెండు (2)

### అడ్డం

1. 'రంగా దయాపరంగా' లో అలంకారం(4)

4. మూడు భుజాలు గల సంవృత పటం (3)

6. ___ రేఖాగణితంని రెనెడెకార్టె కనుగొన్నాడు(4)   10. ½ ఒక క్రమ___ (2)

11. వంద పద్యాలతో రచించే ఒక సాహితీ ప్రక్రియ (4)

13. 'సూర్యుడు' ఆంగ్లంలో (3)   14. दुर्लभ के विलोम शब्द (3)   15. జీవన అవసరాల కొరకు ఎంచుకున్న ఆదాయ మార్గం కుడి నుండి ఎడమకు (3)

17. "अन्याय में उपसर्ग (1)   18. Opposite of THEN (3)   21. బొడ్డు (2)   22. యానకంలో ఏర్పడిన అలజడి (3)   23. 'తినెను' ఆంగ్లంలో (3)

25. పక్షులు పరిణామం చెందిన యుగం (4)   26. దర్పణ ధృవానికి, నాభికి మధ్య దూరం (4).   28. "विदेश" में उपसर्ग (1)   29. ఒక రుచి (2)

33. భిన్నమైన లక్షణాలు తల్లిదండ్రుల నుండి సంతానానికి చేరే ప్రక్రియ (6)

## పజిల్ – 1 సమాధానాలు

ఆగష్టు లో విడుదలైన 'మాబడి' పత్రికలోని పజిల్ – 1 కి విశేషమైన స్పందన వచ్చినందుకు చాలా సంతోషంగా వుంది. ఆగష్టు 27వ తేదీ వరకు అందిన వాటిలో మా 'కీ' ప్రకారం సరియైన సమాధానాలు రాసిన వారు : కె.విజయ x,వైజాగ్ (లాటరీ ద్వారా బహుమతి పొందినవారు); పి.రవి ix, కరీంనగర్; జి.రమ్య x, విజయవాడ; కె.శ్రావణి x, నల్గొండ; వై.నరేష్ x, నిడదవోలు; వై.కిరణ్ ix, కొత్తగూడెం; డి.రమాదేవి x, మహబూబ్ నగర్; యం.సుజిత x, రాజేశ్వరపురం; డి.అఖిల x, మధిర





# నేను గీసిన బొమ్మ




ఈ శీర్షిక కేవలం మా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే. మా పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న వారు వారి మనస్సుకు నచ్చిన బొమ్మను వేసి, రంగులు దిద్ది వారి తరగతి ఉపాధ్యాయుని ద్వారా పంపితే, బాగున్నవి ప్రచురించడం జరుగుతుంది. బాగా వేసిన వారికి బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది.



Pedilite పాఠశాలలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో రెండవ బహుమతి పొందిన చిత్రం
జి.కావ్య,
10 వ తరగతి








మన జాతీయ భాష అయిన హిందీ ని మనం తప్పనిసరిగా నేర్చుకోవాలి. అప్పుడే మనం ఈ దేశంలో ఏ మూలకు వెళ్ళినా బ్రతకగలం. కనీసం రోజుకు రెండు మూడు పదాలైనా నేర్చుకోవాలి. అందులో భాగంగా జోక్స్ తో ప్రారంభిద్దామని అనుకున్నాను. వీటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి.



वाणी कुमारी, यस.ए.
जि.प.उ.पा.राजेश्वरापुरम

## हिन्दी चुटकुले

1. टीचर:- “क्लास में लड़ाई क्यों नही करनी चाहिए..?”
   संजू:-“क्योंकि पता नही एग्जाम में कब किसके पीछे बैठना पड़ जाये..!?

2. टीचर : एक टोकरी में 10 आम है , उसमें से २ आम सड़ गए , बताओ कितने आम बचे ?
   संजू : सर, 10 आम
   टीचर : वो कैसे ?
   संजू : सड़ने के बाद भी आम तो आम ही रहेगा ना , केले तो बन नहीं जायेंगे| आज संजू एक वकील है|

# ఈ నెలలో మా బడిలో .........



ఈ శీర్షికలో ఈ నెలలో మా బడిలో జరిగిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుంది. ఇవి ఇతరులకు ప్రేరణనిస్తాయని మా ఉద్దేశ్యం. అలాగే పిల్లలలో కూడా అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆసక్తి ని పెంచవచ్చని మా అభిప్రాయం.




టి.దుర్గాదేవి,PET

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా.




'మాబడి' మాసపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం

'మాబడి' మాస పత్రికను స్థానిక MLA శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి మరియు DEO శ్రీ పి.మదన్ మోహన్ గార్లు కూసుమంచి క్యాంపు ఆఫీస్ లో జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు.

మా బడిలోని విద్యార్థినీ విద్యార్థులకు చేతి రాత నిపుణుడు, జక్కేపల్లి వాస్తవ్యులు శ్రీ ఏ.వీరాచారి గారి ద్వారా చక్కని చేతిరాత కొరకై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ పిల్లలకు ఎంతగానో ఉపయోగపడింది.



'చదువుతో పాటు నేర్చుకుందాం' లో భాగంగా 9వ,10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 'బుక్ బైండింగ్' చేసుకోవడం ఎలాగో నేర్పించడం జరిగింది.





హైదరాబాద్ బుక్ ఫెయిర్ వారి సౌజన్యంతో 'జల సంరక్షణ' పై వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేయడం జరిగింది. N.Yamuna, 9th కు మొదటి బహుమతి లభించింది.

ప్రొ.జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు మా బడిలో పార్థీనియం (వయ్యారీభామ) మొక్క కలిగించే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, వాటిని తొలగించడం జరిగింది.



హైదరాబాద్ బుక్ ఫెయిర్ వారు అందించిన పుస్తకాలతో 'పుస్తక ప్రదర్శన' ఏర్పాటు చేయడం జరిగింది. ఉపసర్పంచ్, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




డా.జె.రాజసుధ, డా.యస్. చంద్రప్రకాష్, జి.దీప్తి ANM, గార్ల ఆధ్వర్యంలో పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.



"मैं श्रेष्ठ हूँ" यह आत्मविश्वास है, लेकिन "सिर्फ मैं ही श्रेष्ठ हूँ" यह अहंकार है|

# ఎవరు కనుగొన్నారో తెలుసా?





సమీరా, 10వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం



## స్టెతస్కోప్ పుట్టిందిలా.......

హాయ్ ఫ్రెండ్స్ ... జ్వరం వచ్చినప్పుడు అమ్మా, నాన్న మిమ్మల్ని  డాక్టర్ దగ్గరికి తీసుకెళతారు కదా! అప్పుడు డాక్టర్ ఓ పరికరాన్ని రెండు చెవుల్లోనూ పెట్టుకుని, కుడిచెత్తో దాని కొసను పట్టుకుని మీ గుండెలమీద పెట్టి పరీక్షిస్తాడు కదా...! అదేమిటో గుర్తొచ్చిందా! అదినేనే... స్టెతస్కోప్ ని . ఇంతకీ నన్ను ఎవరు, ఎపుడు, ఎలా కనిపెట్టారో తెలుసా!

మొదటిసారి నన్ను(స్టెతస్కోప్‌ను) 1816వ సంవత్సరంలో రేనే థియోఫిలే హయసింత్ లినెక్ అనే ఫ్రెంచి వైద్యుడు తయారుచేసాడు. ఊపిరితిత్తులోని వాయు ప్రసారానికి సంబంధించిన ధ్వనులను వినేందుకు మొదట చెక్కతో సిలిండర్‌ను ఇతను తయారు చేశాడు.



### నా (స్టెతస్కోప్) ఆవిష్కరణ



1816సం.లో లినెక్ ఒక యువతిని పరీక్షించాల్సి వచ్చింది. ఆ రోజుల్లో డాక్టర్ రోగి గుండెను, ఊపిరితిత్తుల్ని పరీక్షించేటప్పుడు తన చెవుల్ని రోగి గుండెకు ఆనించి వినేవాడు. కాని లెనెక్ ఆ యువతిని పరీక్షించడానికి మొహమాటపడ్డాడు. గట్టి వస్తువుల ద్వారా ధ్వని ప్రయాణిస్తుందని అతనికి తెలుసు. కాబట్టి అతను 24 కాగితాల్ని చుట్టగా చుట్టి వాటి ఒక కొనను తన చెవికి, యింకొక కొనను ఆ యువతి గుండెకు ఆనించి వినగా మామూలు పద్ధతిలో కంటే చాలా స్పష్టంగా చప్పుడు వినపడి అతను సంతోషించాడు. తరువాత కొన్ని నెలలపాటు ప్రయోగాలు చేశాడు. చివరకు ఇతను తయారుచేసిన నా(స్టెతస్కోప్) యొక్క సమాచారాన్నీ, నిరూపణనీ ఆధారం చేసుకొని ఒక రాత ప్రతిని 1817 మార్చి 8న తయారుచేశాడు. అంగశ్రవణానికి సంబంధించి నమోదైన మొట్టమొదటి రాతప్రతి యిదే. 1819 లో ఆయన తాను కనుగొన్న విషయాలను 'ది ఎల్ ఎస్కులేషన్ మీడియేట్' పేరిట పుస్తకాన్ని వెలువరించాడు. లెనెక్ నాకు "లె సినిండర్" అని పేరుపెట్టాడు. తరువాత స్నేహితులు, సహచరులు ఇతనికి నచ్చచెప్పాక నాకు("స్టెతస్కోప్") అని పేరును మార్చాడు. గ్రీకు భాషలో స్టెతస్కోప్ కు "నేను గుండెను చూస్తున్నాను" అని అర్థము. లెనెక్ నన్ను (స్టెతస్కోప్‌ను) వెంటనే వాడుకలో ప్రవేశపెట్టాడు. తన ఇంటిలో ఒక చిన్న కర్మాగారాన్ని నెలకొల్పి ఇతను కర్రతో నన్ను (స్టెతస్కోపుల్ని) తయారుచేయసాగాడు. రెండు కర్ర ముక్కల్తో నన్ను తయారుచేసాడు. ఒక వైపు చెవిలో పెట్టుకోడానికీ, యింకొకవైపు శంకు ఆకారంతోనూ వుండేదాన్ని. బోలుగా వుండే యిత్తడి స్తంభాకారపు గొట్టంగల మూడవ ముక్కను ఆ శంకులాంటి ముక్కలోకి వుంచి గుండె కొట్టుకోవడాన్ని వినడానికీ, ఊపిరితిత్తుల్ని పరీక్షించేటప్పుడు అది తీసివేయడానికి వాడబడింది. నా(స్టెతస్కోప్)ఉపయోగంతో లెనెక్ ఇంతకు ముందు తెలియని ఎన్నో రోగాల లక్షణాల్ని కనుగొని వాటిని నమోదుచేశాడు.




1818లో "Societe de I'Ecole de Medecine(మెడికల్ సొసైటీ)"కు అతను ఒక పత్రాన్ని సమర్పించాడు. తరువాత సంవత్సరం ఇతను కనుగొన్న పరిశోధనల్ని వివరిస్తూ ఒక గ్రంథాన్ని ప్రచురించాడు. ఒక్కొక్క గ్రంథ ప్రతితో సహా అతను తయారుచేసిన నేను(స్టెతస్కోపులు) కూడా అమ్మబడ్డాను.

**1816:** పారిస్‌లో లెనెక్ నన్ను తయారుచేసాడు. పిల్లనగ్రోవి మాదిరిగా ఉండే ఓ కర్ర గొట్టం ద్వారా ఒకే చెవితో గుండె చప్పుడు వినేవారు.



**1851:** ఆర్థర్ లేరేడ్ అనే ఐరిష్‌కు చెందిన వైద్యుడు 1851లో రెండు చెవుల ద్వారా వినగలిగే నన్ను(స్టెతస్కోప్) తయారు చేశారు. అయితే 1852లో జార్జ్ కామన్ అనే వైద్యుడు దీన్ని మరింతగా మెరుగుపరిచి, ఈ డిజైన్‌ను వాణిజ్య పరంగా ఉత్పత్తి ప్రారంభించారు.

**1873:** ఈ కాలంలో నాలో (స్టెతస్కోప్‌లలో) అనేక మార్పులు జరిగాయి. అయితే ఇవి క్లినికల్ ప్రాక్టీస్‌లో ప్రాచుర్యంలోకి రాలేదు.




A Traube-type stethoscope in ivory

**1840:** గోల్డింగ్ బర్డ్ అనే వైద్యుడు వంచేందుకు వీలుండే గొట్టంతో నన్ను (స్టెత్‌ను) తయారు చేశారు. దీని సహాయంతో కూడా ఒకే చెవి ద్వారా వినొచ్చు.

**1940:** మొదటిసారి నేను (స్టెత్) తయారైన దాదాపు శతాబ్దం తర్వాత రెండు రకాలుగా నన్ను (స్టెతస్కోప్‌లు) అభివృద్ధి చేసారు.

ఒకటి శ్వాస వ్యవస్థను తెలుసుకునేందుకు కాగా, రెండోది హృదయ స్పందనలకు సంబంధించింది.

నాలో (స్టెతస్కోప్ లలో) రాను రాను అనేక మార్పులు చెంది ఇప్పుడు మీరు చూస్తున్న నేను(స్టెత్) రూపుదిద్దుకున్నాను.





Early stethoscopes



Early flexible tube stethoscopes

తరువాత... ఇప్పుడు మీరు వాడే నేను(ఆధునిక కాలపు స్టెతస్కోప్) 19వ శతాబ్దంలో అభివృద్ధి చేయబడ్డాను. నన్ను ఛాతీకి అభిముఖంగా ఉంచేలా, వృత్తాకారానికి అనుసంధానమై, చెవులకు అమరే విధంగా రూపొందించారు. ఇది సాగే గుణం కలిగిన గొట్టాలను కూడా కలిగి ఉంటుంది.

## స్టెతస్కోపు ప్రస్తుత రకాలు

- సాధారణ స్టెతస్కోపు
- అకస్టిక్ స్టెతస్కోపు
- ఎలక్ట్రానిక్ స్టెతస్కోపు
- నాయిస్ రిడక్షన్ స్టెతస్కోపు




- రికార్డింగ్ స్టెతస్కోపు
- ఫీటల్ స్టెతస్కోపు
- డాప్లర్ స్టెతస్కోపు





ప్రస్తుతం వైద్య, విజ్ఞాన శాస్త్ర రంగాలలో వాడుకలో వున్న సున్నితమైన ఉపకరణాల అభివృద్ధికి స్టెతస్కోప్‌లోని సూత్రం ఉపకరిస్తుంది. రోగి ప్రక్కనే అతని గుండె కొట్టుకోవడాన్ని పర్యవేక్షించే కార్డియోమాటిక్ యంత్రం, గుండెను ప్రేరేపించే కార్డియాక్ పేసర్ దీనికి రెండు ఉదాహరణలుగా చెప్పవచ్చు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో డొగ్గులస్ విమాన సముదాయం సముద్రంలోని జలాంతర్గాముల్ని కనిపెట్టడానికి విద్యుత్కణ సంబంధిత స్టెతస్కోప్‌ను రూపొందించింది.





ఇక సెలవ్



మీ స్టెతస్కోప్





# నేను చేసిన ప్రయోగం



ఈ శీర్షికలో  మా బడి విద్యార్థి ఆ నెలలో తాను చేసిన ప్రయోగాన్ని వివరించడం జరుగుతుంది. ఇది ప్రతి విద్యార్థికి ప్రేరణగా ఉంటుందని మా అభిప్రాయం. చాలా మంది విద్యార్థులు ప్రయోగాలను చేస్తున్నప్పటికీ, బడికి క్రమం తప్పకుండా రావడంలో గానీ, క్రమశిక్షణలో గానీ, చదవడంలో గానీ ముందున్న వారికి ముందుగా అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

## ఈ నెల ప్రయోగ చేసినవారు: బి.నవ్య, కె.ఆదిలక్ష్మి, 9వ తరగతి

హాయ్ ఫ్రెండ్స్! నేను ఈ రోజు మీకు చాలా సులభంగా, తక్కువ ఖర్చుతో ఆక్సీకరణ చర్యను మరియు ఉష్ణమోచక చర్యనూ ఎలా చేయవచ్చో మీకు చెపుతాను, మీరూ  ట్రై చేయండి. చేస్తారు కదూ.........

లక్ష్యం: ఆక్సీకరణ చర్య మరియు ఉష్ణమోచక చర్యలను పరీక్షించుట.





తీసుకున్నవి: పొటాషియం పర్మాంగనేట్($KMnO_4$)(పశువైద్య శాలలో ఉచితంగా ఇస్తారు), గ్లిసరిన్($C_3H_5(OH)_3$)(మెడికల్ షాప్ లో అమ్ముతారు)

చేసిన విధానం:



1. నేను ముందుగా గాజు డిష్ లో కొద్దిగా పొటాషియం పర్మాంగనేట్ ను తీసుకున్నాను.
2. దీనికి 3, 4 చుక్కల గ్లిసరిన్ ని కలిపాను అంతే.
3. కొన్ని సెకన్లలో మంట వచ్చింది.





ఆక్సీకరణం: ఒక సమ్మేళనానికి ఆక్సిజన్ చేర్చడం.

ఆక్సీకారిణి: ఒక సమ్మేళనానికి ఆక్సిజన్ ని అందించే పదార్థం.

ఉష్ణ మోచక చర్య: ఒక రసాయన చర్యలో ఉష్ణ విడుదలయ్యే చర్య.





ఇందులోని రసాయన చర్య:

1. పొటాషియం పర్మాంగనేట్ ఒక అద్భుతమైన ఆక్సీకారిణి.
2. అలాగే గ్లిజరిన్ (1,2,3-propanetriol) త్వరగా అక్సీకరణం చెందేది.
3. $14KMnO_4 + 4C_3H_5(OH)_3 \rightarrow 7K_2CO_3 + 7Mn_2O_3 + 5CO_2 + 16H_2O$





ముఖ్యగమనిక: ఉపాధ్యాయుల సమక్షంలోనే చేయండి.గాలి వెలుతురూ బాగా ఉన్నచోటనే చేయండి.

**ఈ చిన్ని ప్రయోగాన్ని చేస్తారు కదూ!**

**వచ్చే నెలలో మరో ప్రయోగంతో మళ్ళీ కలుద్దాం.......**

నన్ను నేను నమ్ముకున్న ప్రతిసారీ విజయం నన్నే వరించింది. ఒకరిపై ఆధారపడిన ప్రతిసారీ నన్ను నేను నిందించుకోవలసి వచ్చింది.చివరికి నాకర్థమైంది స్వశక్తికి మించిన ఆస్తి లేదని!!

\- షేక్స్ పియర్



# సులభంగా గణితం నేర్చుకుందాం!



వి.వేణుగోపాల్ రాజు,SA
ZPHS
RAJESWARAPURAM

మన పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులకు గణితంలో చతుర్విధ ప్రక్రియలు సరిగా రావడం లేదు. వాటి కోసం రకాల కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోతుంది. గణితం వచ్చిన వాడికి అన్ని సబ్జెక్టులు సులభంగా వస్తాయని ఎన్నో పరిశోధనలలో తేలింది. చిన్న చిన్న టెక్నిక్స్ తో పెద్ద పెద్ద లెక్కలను సులువుగా ఎలా చేయవచ్చో ఈ శీర్షిక ద్వారా పిల్లలకు చేరితే మనం కొంత వరకు విజయం సాధించిన వారమౌతాం.

కాబట్టి ఈ శీర్షికలో ప్రతి నెలా గణిత చతుర్విధ ప్రక్రియలలో ఏదో ఒక దానికి చిట్కాలను వివరించడం జరుగుతుంది.

## రెండంకెల సంఖ్య[ 5చే అంతమొందే] వర్గం రాయడం ఇంత సులభమా!

$35^2$ విలువ ఎంత అనగానే 'అబ్బో అంతపెద్ద లెక్క ఎలా చెబుతారు' అని అంటారు కదా! కానీ చాలా ఈజీగా చెప్పొచ్చు తెలుసా! అదెలా అంటారా....

ఉదా: 1

$35^2 = ?$

ఉదా: 2

$55^2 = ?$

5 చే అంతమొందే రెండంకెల సంఖ్య యొక్క వర్గం రాయాలంటే, ఇచ్చిన సంఖ్యలో పదుల స్థానంలోని అంకెను దాని తర్వాతి అంకె(దానికి '1' కలిపితే వచ్చే అంకె)తో గుణించి, ప్రక్కన '25' వేయాలి. అంతే వర్గం వచ్చినట్లే.

ఉదా: 1 ని చూద్దాం...

$35^2$ రాయాలంటే, ఇచ్చిన సంఖ్యలోని పదుల స్థానంలోని అంకె '3' ను దాని తర్వాతి అంకె '4' ('3' కు '1' కలిపితే వచ్చే అంకె) తో గుణించాలి. అంటే 3x4=12 ఈ '12' పక్కన '25' వేస్తే, మనకు '35' యొక్క వర్గం వచ్చినట్లే. అంటే $35^2$ = 1225 అంతే. చాలా ఈజీగా వుంది కదూ...

ఉదా: 2 ని చూద్దాం...

$55^2$ రాయాలంటే, ఇచ్చిన సంఖ్యలోని పదుల స్థానంలోని అంకె '5' ను దాని తర్వాతి అంకె '6' ('5' కు '1' కలిపితే వచ్చే అంకె) తో గుణించాలి. అంటే 5x6=30 ఈ '30' పక్కన '25' వేస్తే, మనకు '55' యొక్క వర్గం వచ్చినట్లే. అంటే $55^2$ = 3025 అంతే.

ఎంత ఈజీగా వుందో కదా! వచ్చే నెల మరో చిట్కాతో మళ్ళీ కలుద్దాం. ఇక సెలవు.

మీ వేణుగోపాల్ రాజు

# అద్భుత యంత్రం




డి.జయమ్మ, SA

ZPHS RAJESWARAPURAM




మన శరీరం మాంసపు ముద్దతో తయారైన ఒక అద్భుత యంత్రం. ఈ యంత్రంలో అనేక వ్యవస్థలున్నాయి.

అవి, జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ, కండర వ్యవస్థ, అస్థి పంజరవ్యవస్థ, నాడీ వ్యవస్థ, శోష రస వ్యవస్థ, అంతస్రావి వ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, విసర్జన వ్యవస్థ, వ్యాధినిరోధక వ్యవస్థ. గత నెలలో చెప్పినట్లు ఒక్కొక్క అవయవ వ్యవస్థ గూర్చి ఒక్కొక్క నెల వివరంగా తెలుసుకొందాం.

ఈ నెలలో మనం మన జీర్ణవ్యవస్థ గురించి తెలుసుకుందాం.

## కొండలను సైతం పిండి చేసే ఒక అద్భుత యంత్రం మన జీర్ణవ్యవస్థ

నీవు 150 సెం.మీ. లు ఉన్నావనుకో, నీలో వున్న జీర్ణవ్యవస్థ (జీర్ణ నాళం) పొడవు ఎంత ఉంటుందనుకుంటున్నావు? 40 మి.మీ. లు మాత్రమే తెరుచుకునే నోటి ద్వారా మనం తీసుకునే ఆహారం మన శరీరంలో ఎంత దూరం ప్రయాణిస్తుందనుకుంటున్నావు?

తెలుకోవాలని ఉందా…అనేక అద్భుతాలకు నిలయమైన జీర్ణవ్యవస్థ గురించి…..అందులో మొదటగా నోటి గురించి……

రక్తంలో గ్లూకోజ్ ల స్థాయి తగ్గడం, జీర్ణాశయం ఖాళీ కావడం వలన గ్రెలిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. దీని వల్లనే మనకు ఆకలి వేస్తుంది. ఆకలేస్తే మనం ఏదో ఒకటి నోటి ద్వారా తింటాం కదా!



**నోరు:** మనిషి ముఖంలో మధ్యక్రిందభాగంలో ఉంటుంది. దీని ముందుభాగంలో రెండు పెదవులు నోరు తెరవడానికి లేదా మూయడానికి అనువుగా వుంటాయి. వెనుకభాగం గొంతుతో కలుస్తుంది.

నోటి లోపల కదులుతూ నాలుక ఉంటుంది.



నోటి కుహరపు పైభాగాన్ని అంగిలి (Palate) అంటారు. జీర్ణప్రక్రియ నోటినుండే మొదలౌతుంది.

ఇక్కడే ఆహారం చిన్నచిన్నముక్కలుగా చేయబడి లాలాజలంతో కలుస్తుంది.


ఇదే కాకుండా మాట్లాడడానికి,తినడానికి, ద్రవపదార్థాలు త్రాగడానికి, గాలిపీల్చుకోవడానికి మొదలైన ఎన్నో పనులకు ఉపయోగపడుతుంది.

మనిషి నోటిలో ఇంచుమించుగా 100 మి.లీ. ద్రవం పడుతుంది.


మనం తిన్న ఆహారం మొదటగా నోటిలో జీర్ణం అవుతుంది. అందుకు ఉపయోగపడేవి గ్రంథులు.

**నోటిలో మూడు జతల లాలాజల గ్రంథులు** ఉంటాయి.

1. పెరోటిడ్ (చెవి క్రింద) (Parotid Glands)
2. అథోజంబిక (దవడల క్రింద)(Submandibular Glands)
3. అథోజిహ్వక (నాలుక క్రింద) (Sublingual Glands)










Salivary Glands

ఈ గ్రంథులు లాలాజలాన్ని విడుదల చేస్తాయి. లాలాజలంలో ముఖ్యంగా ఏమైలేజ్, టయలిన్ అనే ఎంజైములు ఉంటాయి. ఇందులో ఏమైలేజ్ కార్బోహైడ్రేట్స్ ను సరళ పదార్థాలుగా మారుస్తుంది. ఇది క్షార ధర్మం కల్గి ఉంటుంది. నోరు(ఆస్యకుహరం) లో ఆహారాన్ని బాగా నమలడం వలన మనం తిన్న పదార్థ అణువులు అతి చిన్నగా మారుతుంది. బాగా నమిలి తినే అలవాటు ఉన్న వారి నోటిలో లాలాజలం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఫలితంగా నోటి ఆరోగ్యం బావుంటుంది . అతి చిన్నగా మారిన పదార్థం లాలాజలంతో కలవడం వల్ల కార్బోహైడ్రేట్స్ జీర్ణమై 'బోలస్' అనే జిగురు ముద్దగా మారుతుంది. ఈ బోలస్ గ్రసని(Pharynx) ని చేరుతుంది. గ్రసని ద్వారా 25 సెం.మీ పొడఉండే ఆహార వాహికలోనికి వెళుతుంది. అక్కడ ఈ ముద్ద పెరిస్టాలిటిక్ చలనం ద్వారా జీర్ణాశయం లోనికి పోతుంది. …..ఇంకా వుంది… వచ్చే నెలలో…..





ఇక సెలవ్

మీ జయమ్మ

# గణిత శాస్త్రవేత్తలు – సేవలు




MD.SUJATH ALI, SA
ZPHS RAJESWARAPURAM


## హాయ్ పిల్లలూ !!!

ఈరోజు మనం మన లెక్కల పుస్తకాలలో తరచుగా వచ్చే గణిత శాస్త్రవేత్త ల గురించి మరియు వారు ప్రపంచానికి అందించిన గణిత సేవల గురించి తెలుసుకుందామా !!!


## ప్రముఖ గణిత శాస్త్రవేత్తలు - వారి గణిత సేవలు (PART-1)



**ఆర్యభట్ట (క్రి.శ.476-550) :** ఆర్యభట్ట క్రి .శ .476 మార్చి 21 న పాటలీపుత్రం లో జన్మించాడు. π విలువ 3.1416 అని, మొదటి నాలుగు దాశాంశాల వరకు కనుగొని ప్రపంచానికి తెలియజేశాడు. ఆర్య భట్టీయం అనే గ్రంధాన్ని వ్రాశాడు, సున్నా ని కనుగొన్నాడు. భారత దేశం ప్రయోగించిన మొదటి ఉపగ్రహానికి ఇతని పేరునే " ఆర్యభట్ట" గా పెట్టడం జరిగింది.



**యూక్లిడ్ (క్రి.పూ .330 -275) :** యూక్లిడ్ ను "Father of Geometry" గా పిలుస్తారు. ఇతను గాణితాంశాలన్నిటిని సేకరించి నిర్వచనాలు, స్వీకృతాలు, సిద్ధాంతాలు గా వర్గీకరించి "ELEMENTS" అనే గ్రంధం రాశాడు. ఈనాటికి కూడా మన గణిత పాఠ్యాం శాలలో అధిక భాగం ELEMENTS గ్రంధాన్ని అనుసరించేవే.



**జార్జి కాంటర్ (క్రీ.శ.1845-1918) :** రష్యా లో జన్మించిన జార్జి కాంటర్ జర్మనీకి వలస వెళ్ళాడు. ఆధునిక గణితం అనేక శాఖలుగా అభివృద్ధి చెందడానికి ఆధారమైన సమితి వాదాన్ని ప్రతిపాదించి, అభివృద్ధిపరచి ఆధునిక గణిత భాషకు ఆద్యుడైనాడు





**బ్రహ్మగుప్త (క్రి .శ.598-670) :** ఉజ్జయిని లో జన్మించాడు. "బ్రహ్మ స్పుట సిద్ధాంత" అనే గ్రంధాన్ని రచించాడు . ఇందులో అంక గణితం, పూర్ణ సంఖ్యలు, భిన్నాలు, శ్రేణులు,సామాన్య వడ్డీ, క్షేత్ర గణితం, సమతల జ్యామితి ఉన్నాయి. ఇతను వరహామిహిరుని తో కలసి హెరాన్ త్రిభుజ వైశాల్య సూత్రం మరియు దాని ఆధారంగా చతుర్భుజ వైశాల్య సూత్రాన్ని కనుగొన్నాడు.




**కార్ ల్ ఫెడ్రిక్ గౌస్ (క్రీ.శ. 1777-1855):** ఇతను ప్రఖ్యాత జర్మన్ గణిత శాస్త్రవేత్త. 10 సం. వయస్సు లో తన గణిత ఉపాధ్యాయుడు ఇచ్చిన సమస్య 1 నుండి 100 వరకు గల సహజ సంఖ్యల మొత్తం కనుక్కోమనగ, కొన్ని సెకనుల లోనే జవాబు చెప్పి ఆశ్చర్య పరిచాడు. అతడు అనుసరించిన నియమాన్నే నేడు మనం అంకశ్రేడి n పదాల మొత్తం కనుగొనడం లో ఉపయోగిస్తున్నాం. (ఇంకా వుంది)

మీ అలీ







# తెలుసుకుందామా!



వీరాంజనేయులు, SA
ZPHS RAJESWARAPURAM



**ఈ బొమ్మను గుర్తు పట్టారా!! ఇదిదేనికి సంబంధించినదో తెలుసా!!**
**ఐతే చదవండి...**

ప్రపంచ చరిత్రలో మానవ జాతి మునుపెన్నడూ ఎరుగని విధంగా జరిగిన అత్యంత వినాశకరమైన రెండు ప్రపంచ యుద్ధాలు భూగోళంపై మన మనుగడనే ప్రశ్నార్థకం చేశాయి. అలాంటి వినాశనాలు భవిష్యత్తులో జరుగకుండా ఉండాలంటే నిత్యం శాంతిని కనిపెట్టుకొని ఉండే ఒక అంతర్జాతీయ సంస్థ ఉండాలన్న ఆలోచనలోనుండి పుట్టిందే **ఐక్యరాజ్యసమితి(UNO).** భావితరాల వారిని యుద్ధభీతి నుంచి కాపాడటమే దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

UNO అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించింది ఎవరో తెలుసా! అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ కృషి ఫలితంగా 1920 జనవరి 10న జెనీవా కేంద్రంగా నానాజాతి సమితి ఏర్పడింది. కానీ హిట్లర్ పోలండ్‌ను ఆక్రమించుకోవడంతో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. దీంతో నానాజాతి సమితి ఉనికి ప్రశ్నార్థకమైంది. రెండో ప్రపంచ యుద్ధం (1939-45) సమయంలోనే ప్రపంచశాంతి కోసం చర్చలు ప్రారంభమయ్యాయి. తిరిగి మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా 1941 ఆగస్టు 14న అట్లాంటిక్ మహాసముద్రంలో ఉన్న న్యూఫౌండ్ లాండ్‌లోని ఓడరేవులో అట్లాంటిక్ చార్టర్‌పై విన్‌స్టన్ చర్చిల్ (ఇంగ్లండ్ ప్రధాని) ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ (అమెరికా అధ్యక్షుడు) సంతకాలు చేశారు. 1945 జూన్‌లో 50 దేశాలు ఎక్స్-చార్టర్‌పై సంతకాలు చేశాయి. మనదేశం ఐక్యరాజ్య సమితిలో 1945 అక్టోబర్ 30న సభ్యత్వం తీసుకుంది. భారతదేశం కూడా 51 దేశాల్లో ఒకటిగా ఉంది.

ఈ సమితి ప్రారంభానికి ముందు ఆరు సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం 1942లో జరిగింది. ఆ తర్వాత మాస్కో సమావేశం (1943), టెహరాన్ సమావేశం (1943), డంబార్టన్ ఓక్స్ సమావేశం (1944), యాల్టా సమావేశం (1945), శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగాయి.

ఐక్యరాజ్య సమితి (ఐరాస)లో 111 ప్రకరణలు, 19 అధ్యాయాలున్నాయి. ఐక్యరాజ్య సమితి చార్టర్ రూపకర్త జాన్ క్రిస్టియన్ (దక్షిణాఫ్రికా). ఐరాస చార్టర్ చట్టాన్ని 1945 జూన్ 26న ఆమోదించింది. ఐరాస 1945 అక్టోబర్ 24న ఏర్పడింది. 2005లో ఐరాస 60 ఏండ్ల వేడుకలను జరుపుకున్నది. 1952కు పూర్వం ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాలు లండన్‌లోని సెంట్రల్ హాల్‌లో జరిగేవి. 1952 తర్వాత ప్రధాన కార్యాలయం కోసం జాన్‌డి రాక్‌పెల్లర్ 17 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. ఐరాస ప్రారంభంలో సభ్య దేశాల సంఖ్య 51. ప్రస్తుతం 193 దేశాలకు సభ్యత్వం ఉంది. ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంవత్సరం జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఉంటుంది.



ఐరాస జెండాను 1947 అక్టోబర్ 20న సాధారణ సభ ఆమోదించింది. లేత నీలం రంగు బ్యాక్‌గ్రౌండ్‌పై తెల్లటి గ్లోబ్, గ్లోబ్‌కు ఇరువైపులా రెండు ఆలీవ్ కొమ్మలతో జెండా ఉంటుంది. ఐరాస జెండా పొడవు 5:3 లేదా 3:2 నిష్పత్తిలో ఉంటది. ఐక్యరాజ్య సమితి చిహ్నం ఆలీవ్ కొమ్మలు.ఇవి శాంతికి చిహ్నం.

ఇంకా వుంది....

మీ **వీరంజనేయులు**



# గురుపూజోత్సవం స్పెషల్



"గురుబ్రహ్మ: గురువిష్ణు:
గురుదేవో: మహేశ్వర:
గురుసాక్షాత్ పరబ్రహ్మ:
తస్మైశ్రీ గురవే నమ:"

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కలగలసిన రూపమే గురువు. అందుకే మాతృదేవోభవ:, పితృదేవోభవ:, ఆచార్యదేవోభవ: అన్నారు. అంటే తల్లితండ్రుల తర్వాత అంతటి స్థానాన్ని పొందేది గురువే. పిల్లలు తల్లితండ్రులతో గడిపే సమయం కంటే గురువులతో గడిపే సమయమే ఎక్కువ. పిల్లలకు బడి మరో ప్రపంచం లాంటిది. విజ్ఞానాన్ని పొందడం కోసం వారిని మనం బడికి పంపిస్తుంటాం. రాతిని సానపట్టి వజ్రంగా మలిచే వాడు `గురువు'. శిలనుసైతం అందమైన శిల్పంగా మలిచే శిల్పి `గురువు'. స్వర్ణాన్ని ఆభరణంగా మలిచే స్వర్ణకారుడు `గురువు'. మట్టి ముద్దను పాత్రగా మలిచే కుమ్మరి `గురువు'. విద్యార్థికి ప్రేమతో విద్య, బుద్ధి, క్రమశిక్షణ, జాతీయ సమైక్యత నేర్పించి, ఉత్తమ పౌరుడుగా తీర్చిదిద్దేవాడు `గురువు'. తల్లి తన పిల్లలకు మొదటి గురువే అయినా, ఒక విద్యార్థి జీవితంలో అధిక ప్రభావాన్ని చూపేది గురువే. అంతటి ఉత్తముడు కాబట్టే గురువు దైవ స్వరూపంగాను, తల్లితండ్రుల తర్వాత స్థానాన్ని పొందాడు. విద్యార్థులపై గురువుల ప్రభావం ఎంతగా ఉంటుందంటే, మంచిగా చదవడం వలనో, లేక వారికిష్టమైనట్లు ఉండడం వలనో గురువు మెప్పుపొంది వారి వారి కనుసన్నలలో ఉండడానికి ప్రయత్నిస్తుంటారు విద్యార్థులు. గురువు పొగిడితే పొంగిపోతారు. గురువు కించపరిస్తే కృంగి పోతారు. నిజానికి చెప్పాలంటే గురువే వారికి ఆదర్శప్రాయుడు (రోల్ మోడల్).

అమ్మానాన్నలు ప్రాణం పోస్తే ....ఆ ప్రాణానికి విలువలు నేర్పేది గురువు.ఒక పరిపూర్ణ వ్యక్తిగా సంఘంలో నిలబడేలా చేసేది గురువు. **గురువు, దైవం ఇద్దరూ ఒకేసారి ఎదురుగా నిలబడితే ముందుగా గురువుకే నమస్కరిస్తానని, దైవం గురించి చెప్పి, దైవాన్ని తనకు పరిచయం చేసిన గురువే తనకు దైవం కంటే ఎక్కువ అని చెప్పాడు ప్రసిద్ధ హిందీ కవి కబీర్ దాస్.** బతకలేక బడిపంతులు అని నానుడి....కానీ బతకలేక కాదు పిల్లల బతుకులకోసం బతుకుతున్న కొంతమంది గురువులను గురించి గురుపూజోత్సవం రోజు తప్పక తెలుసుకోవాలి...ముందుగా అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

ఏదైనా ఒక విద్య నేర్చినవారిని గానీ, చదువులో రాణించిన వారిని గానీ అడిగితే, వారు తమ విజయం వెనుక ఉన్న గురువు పేరే చెప్తారు. తాము చదువు పూర్తిచేసి ఉన్నతస్థానాల్లో ఉన్నప్పుడు గురువులు కన్పిస్తే తెలీనట్లు ప్రవర్తించడం చాలా తప్పు. తన శిష్యులు ఎంత ఉన్నతస్థానాల్లో ఉన్నారో చూసి గర్విస్తారు గురువులు. వారికి నమస్కరిస్తే మనసారా ఆనందిస్తారు. అంతకుమించిన గురుదక్షిణ ఏముంటుంది గురువులకి. **తన ఆదర్శాలకు అనుగుణంగా శిష్యుణ్ణి తయారు చేసేవాడే నిజమైన గురువు. తన గురువు యొక్క వ్యక్తిత్వాన్ని తనలో ప్రతిబింబింప చేసేవాడే నిజమైన శిష్యుడు.**

దేశానికి నేత అయినా గురువుకు విద్యార్థే. ఉపాధ్యాయుల దిశానిర్దేశమే లేకపోతే విద్యార్థుల జీవితాలు చీకటి ప్రయాణాలు అవుతాయి. **"విద్యకు విద్యార్థులు అంకితం-ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకితం"**

ఈ అవినాభావ సంబంధంతోనే సంస్కారవంతమైన సమాజనిర్మాణం" అని చెప్పిన భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నాము. మనలాగే అనేక దేశాలు కూడ ఈ టీచర్స్ డే ని జరుపుకుంటాయి. అమెరికాలో ప్రతి సంవత్సరం మే నెల మొదటి ఆదివారం టీచర్స్ డే గా జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా 100 పైగా దేశాలు అక్టోబర్ 5న టీచర్స్ డే గా గుర్తిస్తూ ఆ దేశాలలోని గురువులను సత్కరిస్తారు.

మనదేశంలో స్వాతంత్ర్యదినోత్సవం, గాంధీ జయంతుల తరువాత దేశవ్యాప్తంగా ప్రతిచోటా జరిగే పండుగ ఉపాధ్యాయ దినోత్సవం. తల్లిదండ్రులు జన్మనిస్తే, చదువుతో క్రమశిక్షణ, విలువలను నేర్పి సమగ్ర వ్యక్తిత్వం గల మనిషిగా తీర్చిదిద్ద గల శక్తి కేవలం ఒక గురువుకే ఉన్నది. కుటుంబ సభ్యుల తరువాత ప్రతి మనిషి తన జీవితంలో ఎక్కువ కాలం గడిపేది గురువుతోనే అందుకే గురువంటే ఇప్పటికి మన సమాజంలో గౌరవం.

## ఆలోచించండి.....

సెప్టెంబర్ 5, మన "భారతరత్న""సర్వేపల్లి రాధాకృష్ణన్" గారి జన్మదినోత్సవం, అంతే కాదు "ఉపాధ్యాయ దినోత్సవం" కూడా.... ఒక అద్వితీయ అసామాన్య ఉపాధ్యాయుడు మన దేశానికి రాష్ట్రపతి అయ్యారు. ఒక గురువు తలుచుకుంటే రాష్ట్రపతి ఏంటి ఏమైనా కాగలడు. కానీ ఆ పదవి కూడా కృష్ణన్ గారు కావాలని అనుకోలేదు.. ఆయనే కాదు **ఏ గురువు కూడా తన పదవి గురించీ, పరపతి గురించీ ఏనాడు ఆలోచించడు, ఒక్క తన శిష్యుల భవిష్యత్తుని గురించి తప్ప...!** అలా శిష్యుల కోసం పడే తపనలోనే గురువు జీవితం అయిపోతుంది.. అందుకే అనుకుంటా, సర్వేపల్లి వారు అంతటి మహనీయులు కాబట్టే వారి శిష్యులు వారిని పల్లకి లో ఊరేగించారు.. ఆయనకు బ్రహ్మ రథం పట్టారు. ఒక గురువు కు అంతకన్నా కావాల్సింది ఏముంది చెప్పండి..!

మరి నేడు మనం అందరం అలాగే ఉన్నామా? నిజంగా గురువును గౌరవిస్తున్నామా? గౌరవం సంగతి పక్కన పెడితే కనీసం మర్యాద కూడా ఇవ్వలేని దుస్థితికి ఈనాడు దిగజారిపోతున్నారు. క్లాసులో గురువు ఉండగానే అల్లరి చేసేవారూ, వారిపై జోకులు వేసేవారూ, బయట కనపడితే ఆయన ఎవరో కూడా తెలియనట్లు ప్రవర్తించేవారూ ఈ రోజుల్లో లేకపోలేదు. ప్రస్తుత సమాజం లో ఇవన్నీ పాటించక పోయినా కనీసం గురువు తరగతి గది లో ఉన్న కాసేపు అల్లరి చేయకుండా ఆయన చెప్పే మంచి విషయాలను ఆలకించి, చెప్పిన పని చేస్తే చాలు గురువుకి సన్మానం చేసినట్లే! మీరు కనీసం అలా చేస్తున్నారా... ఒక్కసారి ఆలోచించండి....!

## గురువులకు వందనాలు.....

గురుపూజోత్సవం అంటూ ఓరోజును కేటాయించి ఆరోజు గురువును సన్మానించడమే కాదు. గురువంటే గౌరవాభిమానాలు ఎప్పుడూ ఉండాలి. అలాంటి నడవడిక గురువు కలిగిఉండాలి. అలా గౌరవించే సంస్కృతి మనం మన పిల్లలకు నేర్పాలి. వినయంతో విద్య రాణిస్తుంది. ఎంతో ప్రతిభావంతులైన, శిక్షణ పొందిన గురువులు ఉన్నారు. గురువులు సహనంతో వెనుకబడిన విద్యార్థిని కించపర్చకుండా చక్కని ప్రోత్సాహాన్నిచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలి. **తోటమాలికి తోటలోని పూలన్నీ ఎలా సమానమో, గురువు కూడా తరగతిలోని ప్రతి విద్యార్థినీ ఒకేలా ప్రోత్సహించాలి.** గురువులు తమ విద్యార్థులకు విద్యతోపాటు సేవాగుణం పెంపొందించాలి. మనదేశంలో అత్యంత ఉన్నతస్థానాన్ని

అధిష్ఠించిన డా॥ సర్వేపల్లి రాధాక్రిష్ణన్, డా॥ అబ్దుల్ కలాం ఉపాధ్యాయులే. అలాగే ప్రపంచంలో అత్యుత్తమ సేవలందించిన మదర్ థెరిస్సా కూడా ఉపాధ్యాయురాలే. చంద్రునిపై తొలి అడుగు మోపిన వ్యోమగామిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చివరికి గురువుగానే స్థిరపడ్డాడు. ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావు ఫూలే భార్య, సావిత్రి ఫూలే మనదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయిని. మరో సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం లాయర్ వృత్తి వదిలి, ఉపాధ్యాయ వృత్తిని ఇష్ట పడ్డారు. డా॥ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ 75వ జయంతి (సెప్టెంబరు5, 1975) న ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం జరుపుకోవాలని ప్రకటించడం జరిగింది.

**ఈ గురుపూజోత్సవంనాడు నాకు విద్యనేర్పిన ప్రతి గురువును స్మరించుకొంటూ వారికి నా ప్రణామాలు తెలియజేస్తున్నాను.** అలాగే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసుకొంటూ ...


## "భారతరత్న" డా॥ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ గారి గురించి.....

ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా ఆయన గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. సర్వేపల్లి 1888 సెప్టెంబర్ 5న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మలకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం మాత్రం తిరుపతి, నెల్లూరు, మద్రాసులో జరిగింది. ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించిన సర్వేపల్లి పాఠాలు చెబుతుంటే విద్యార్థులు ఎంతో ఆసక్తితో వినేవారు. ప్రపంచవ్యాప్తంగా పలు విద్యాసంస్థల్లో గౌరవ సభ్యులుగానూ, విజిటింగ్ ప్రొఫెసర్‌గా సేవలందించిన ఆయన మహా పండితులు. అందుకే ఆయనను ఎన్నో అవార్డులు వరించాయి. గ్లోబల్ టీచర్ ఆఫ్ మోడరన్ టైమ్స్‌గా ఆయన గుర్తింపు పొందారు.

**మంచి విద్యార్థుల వల్లే మంచి ఉపాధ్యాయులు తయారవుతారనీ, అదేవిధంగా మంచి ఉపాధ్యాయుల వల్లే మంచి విద్యార్థులు తయారవుతారని ఆయన చాటి చెప్పారు.** మంచి విద్యార్థిగా, ఉపాధ్యాయుడిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఎన్నో పదవులను అంలకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతీయులకు ఆదర్శమూర్తి.

## మహనీయులుగా ఉండాలని ఆశిస్తూ.....


ఇక గురువుల విషయానికివస్తే మొదట చెప్పినట్లు ఒక విద్యార్థి జీవితం కోసం తన సర్వాన్ని మర్చిపోయే వాడే గురువు. ఈనాటికీ కూడా గురువులను గౌరవించే విద్యార్థులు లేకపోలేదు.., అలాగే విద్యార్థుల భవితకి నిరంతరం తపన పడే గురువులూ లేకపోలేదు... కాకపోతే **"విద్యార్థి అనే వాడు లేకపోతే గురువు అనే పదమే ఉండదు" అని గురువు, "గురువు లేని నాడు ఎవడూ విద్యార్థి కాలేడు" అన్న సత్యాన్ని విద్యార్థి గుర్తించి**, గురువు విద్యార్థిపై వాత్సల్యాన్ని, విద్యార్థి గురువుపై గౌరవాన్ని కలిగి ఉన్ననాడు ప్రతీ ఒక్కరూ మహనీయులుగా ఉండగలరని ఆశిస్తూ.....



మీ

**ఆకు(ఆదిత్య కుమార్)**

చైతన్యాన్ని రగిలించి, ఒక విషయాన్ని క్రియేటీవ్‌గా చెప్పడం అనేది కేవలం టీచర్‌కు మాత్రమే ఉన్న సుప్రీమ్ ఆర్ట్. - అల్బర్ట్ ఐన్‌స్టీన్



# ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక....

హాయ్ ఫ్రెండ్స్! ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకుంటున్న మా విద్యార్థులు వారి మనోభావాలను ఈ శీర్షిక లో తెలియజేస్తారు. ముందుగా వీరికి జన్మదిన శుభాకాంక్షలు. ఐతే ప్రతి నెలా చాలా మంది పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటారు. కాబట్టి వారిలో క్రమం తప్పకుండా బడికి వచ్చే వాళ్ళకు, చదువులో చురుకుగా వుండే వాళ్ళకు, ఆటలలో పాల్గొనే వాళ్ళకు ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.



హాయ్ ఫ్రెండ్స్, ముందుగా నాకు జన్మ నిచ్చిన మా అమ్మకు జీవితాంతం రుణపడి వుంటాను. ఆ తర్వాత మన దేశానికి. నేను పెద్దయ్యాక ఆర్మీలో చేరి దేశ సేవ చేస్తూ అమ్మను మంచిగా చూసుకుంటానని మాటిస్తున్నాను.

మీ స్నేహితుడు: ఆర్.అనిల్, 7వ తరగతి.

హలో ఫ్రెండ్స్, నమస్కారం,నాకు అమ్మ అంటే చాలా ఇష్టం ఎందుకంటే ప్రేమగా చూసుకుంటుంది. నేను పెద్దయ్యాక టీచర్ కావాలనుకుంటున్నాను. నేను టీచర్ అయ్యాక అమ్మా,నాన్నలను బాగా చూసుకుంటాను

మీ స్నేహితురాలు:యం.పల్లవి, 8వ తరగతి.



హలో ఫ్రెండ్స్, అమ్మ అంటే నాకు చాలా ఇష్టం.ఎందుకంటే మన కోసం త్యాగం చేసి మనల్ని బతికిస్తుంది. పెద్దయ్యాక డాక్టర్ అయ్యి అమ్మకు, ఊరి వాళ్ళకు సేవ చేస్తాను.

మీ స్నేహితురాలు: బి.భార్గవి, 7వ తరగతి.



హాయ్ ఫ్రెండ్స్,
నాకు జన్మ నిచ్చిన అమ్మకు పాదాభివందనాలు. నా కోసం మా అమ్మ ప్రతి రోజూ కష్టపడుతుంది. కానీ నేను అమ్మకు ఏమీ ఇవ్వ లేక పోయాను. అమ్మకంటే ఎవరూ గొప్ప కాదు.దేవుడు,దేవతలు వున్నారో లేదో కానీ నాకు మా తలిదండ్రులే దేవుడు,దేవత.నేను బాగా కష్టపడి చదివి ఇండియన్ సోల్జర్ ని అవుతాను.దేశానికి కాపలాగా ఉంది,,దేశానికి సేవ చేస్తూ అమ్మ, నాన్నలకు ఏ కష్టం రాకుండా చూసుకుంటాను.

మీ బాలరాజు,10వ తరగతి.



అందరికీ నమస్కారం,
రెండు అక్షరాల కలయికే అమ్మ. నవ మాసాలు మోసి అమ్మ మనకు జన్మ నిస్తుంది. అనుక్షణం మన గురించే ఆలోచిస్తుంది.అమ్మ మన కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తుంది. నేను పెద్దయ్యాక డాక్టర్ అయ్యి నా తల్లిదండ్రులను బాగా చూసుకుంటూ అందరికీ సేవ చేస్తాను.

మీ ఫ్రెండ్ : వి.నవ్య,9వ తరగతి.





నమస్కారం,
ముందుగా నాకు జన్మ నిచ్చిన తల్లికి నమస్కారం. నా కోసం మా అమ్మ తపన పడింది. నేను పెద్దయ్యాక లాయర్ అయ్యి, మా అమ్మకు కష్టం లేకుండా చూసుకుంటాను. మా అమ్మ ఆశీస్సులతో

మీ స్నేహితురాలు: ఐ.దుర్గాభవాని, 8వ తరగతి

ముందుగా నాకు జన్మ నిచ్చిన తల్లికి వందనాలు. మరో జన్మ అంటూ వుంటే మళ్ళీ నాకు ఈ అమ్మే కావాలి. నేను పెద్దయ్యాక టీచర్ అయ్యి మా అమ్మను చక్కగా చూసుకుంటాను.

మీ హారిక, 8 వ తరగతి.





# ఇంగ్లీషులో మాట్లాడదాం రండి




G.SRINU, SA
ZPSS RAJESWARAPURAM

హాయ్ ఫ్రెండ్స్!

ఆంగ్ల మాధ్యమం లో చదివే పిల్లలు ఆంగ్లాన్ని స్కూల్ లోనే నేర్చుకొంటారు. మనం వారితో ఇంట్లో తెలుగు లోనే మాట్లాడుతున్నాం. పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడకపోవడానికి ఇది ఒక కారణం. వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం. ఈ నాలుగు ప్రక్రియల ద్వారా మాత్రమే ఒక భాష ను నేర్చుకోగలం. మన స్కూల్స్ లో దీన్ని తలకిందులు చేసి.... అంటే ముందుగా రాయడం తో ఇంగ్లీష్ భాష నేర్పుతారు . అందుకే పిల్లలు సరిగా ఇంగ్లీష్ నేర్చుకోరు. అదేంటి అంటే "మీరు ఇంట్లో కూడా ఇంగ్లీష్ లో మాట్లాడితేనే పిల్లలకు ఇంగ్లీష్ వస్తుంది" అంటారు. అలాంటి గురువులకు ఇలా చెప్పాలి, "తల్లి పిల్లలకు భాష నేర్పించినట్టే, అంటే పిల్లలతో చిన్న చిన్న మాటలతో మాట్లాడడం...... వారు దాన్ని తిరిగి చెప్పేలా చెయ్యడం......బాషా బోధన ఇలా జరగాలి అని."

ఇకపోతే మనం ఇపుడు పైన చెప్పినట్లుగా ముందుగా వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం క్రమంలో వెళదాం. మరి మొదటిది వినడం అన్నారు గదా! వినడానికి ఆడియో ఇవ్వకుండా రాసిస్తే ఎలాగా అనుకోకండి. ఆడియో ఇక్కడ ఇవ్వలేం కదా! క్రింద ఇచ్చినవి మీ ప్రక్కన ఇంగ్లీష్ వచ్చిన వారిని చెప్పమనండి, మీరు వినండి, తిరిగి వారితో మాట్లాడండి, ఆ తర్వాత చదవండి, రాయండి. అంతే సింపుల్ గా ఇంగ్లీష్ లో మాట్లాడటం అలవాటు అవుతుంది. చేస్తారు కదూ......................

(గత సంచిక తరువాయి) బొమ్మలతో మొదలుపెట్టాను. బొమ్మలే మీకు చాలా నేర్పిఉంటాయి. Ramu Family పరిచయాన్ని కొనసాగిద్దాం........





ఈ పరిచయ కార్యక్రమాన్ని మీరు ప్రాక్టీస్ చేయండి......

వచ్చే నెలలో మళ్ళీ కలుద్దాం......

మీ శ్రీను

**ఉత్తమ గురువంటే లక్ష్యాన్ని ఎక్కడ చూడాలో, ఎలా చూడాలో చెప్పేవాడు. ఏం చూశావో చెప్పేవాడు కాదు.**

\- రవీంద్రనాథ్ ఠాగూర్





# కవితలు రాద్దాం రండి.......



హాయ్ ఫ్రెండ్స్,

పిల్లలకు భాషా మాధుర్యాన్ని తెలపాలని, వారిలో భాషా నైపుణ్యాన్ని పెంచాలని, భాష పట్ల అభిరుచి పెంచాలని ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాం. ఇందులో పిల్లలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాసిన కవితలను ప్రచురించడం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. మొదటి సంచిక కాబట్టి ఉపాధ్యాయులవే ఎక్కువగా ఇవ్వడం జరిగింది.



**చిట్టి తల్లి మిల్కీ కోసం**

!! సీతాకోకబడి !! !! సీతాకోకబడి !!

పొద్దున్నే
తన కలల దుప్పటి తీసానా
దోసెడు నవ్వుల పువ్వుల్ని
నా ముఖం పై ఫెడిల్లుమని
విసురుతుంది.
బ్రష్ పై
పేస్టు పెట్టిస్తానా
ఆవులిస్తూ టీవీ ముందు కూర్చొని
డోరేమాన్ కు గుడ్ మార్నింగ్
చెపుతుంది.
తల్లి కోప్పడిందా
నిన్న సాయంత్రం తెచ్చుకున్న చాక్లెట్లకై
మారాం చేస్తుంది.

సముదాయించాలంటే పరిగడుపునే
స్వీట్లు చప్పరిస్తూ శాంతి పడుతుంది.
పంచదార చిలకల్లాంటి రెండు ముద్దుల్ని
గులాబి రెక్కల్లాంటి కొంత నవ్వును
నా జేబులో వేసి స్కూలుకు బయలుదేరుతుంది.
సరిగ్గా అపుడే చూస్తాను
ప్రతి ఉదయం
సీతాకోక చిలుక యూనిఫాం వేసుకోవడం
టక్కు టై షూ వేసుకోవడం
తూనీగ రెక్కలతో తుర్రున ఉడాయిస్తుంది.
సాయంత్రం
హోం వర్కులో తను టీచర్ అయితే
నేను స్టూడెంట్ నవుతాను.
తన చిట్టి బొమ్మలకు
నేను వళ్ళంతా పులుముకున్న
రంగుల క్రేయాన్స్ బాక్స్ నవుతాను.
నా గుండె కొమ్మపై తూనీగలా వాలినపుడు
నేను వెన్నెల పరుచుకున్న
ఆకాశంలా మారిపోతాను.

- by గరికపాటి మణీందర్



చెక్కిన బల్లల మీద
చక్కగా కూర్చున్న శిష్యులు
ఎదురుచూస్తున్నారు
తమతో ముచ్చటించే చూపులు
ఎపుడొస్తాయా అని,
అది గమనించిన నా నయనాలు
వారిని చేరుకున్నాయి.
నా భావాలూ, వారి మనో నేత్రాలూ
ఒపికున్నంతసేపు
గుస గుసలు పెట్టుకున్నాయి.
మధ్య మధ్య
ముసి ముసి నవ్వులు
నవ్వుకున్నాయి.
ఈ సన్నివేశానికి ప్రత్యక్ష సాక్షులుగా
పరీక్షల్లో మార్కులు
మౌన స్వరంతో వాటిని
మెచ్చుకున్నాయి.

- ఆకు(ఆదిత్య కుమార్)



జై గురుదేవ!
గురు వాక్కుకు ప్రణమిల్లుతూ
దేదీప్యమానమౌత
గురువాజ్ఞకు విలువిస్తూ భవితకు పునాది నౌత
త్రిమూర్తి రూపాన్ని మనో మందిరాన నిలిపి
త్రిలింగ దేశానికి తరగని చైతన్యమౌత
"గురువాక్కు"
ఆకాశమే హద్దుగా అవకాశాల అందిస్తూ
అవధులు లేని వాత్సల్యం కురిపిస్తూ
విజ్ఞాన భాండాన్ని బహు విపులంగా బోధిస్తూ
విలువైన జీవితానికి విలువలను అందించే.
"గురువాక్కు"
అనితరసాధ్యమైన అంశాలను చేదిస్తూ
అనుభవాల జ్ఞానాన్ని రంగరించి,ఉద్యమిస్తూ
విశ్వవ్యాప్త జ్ఞానాన్ని వీనుల విందు చేస్తూ
వినయాన్ని సదా నిలిపి వివేకాన్ని అందించే
"గురువాక్కు"
నమ్ముకున్న వృత్తి పట్ల గౌరవాన్ని చూపిస్తూ
నవభారత నిర్మాతగా చక్కని పునాది వేస్తూ
నవ్యమైన భావాలను నిత్యనూతనం చేస్తూ
అజ్ఞాన తిమిరాన్ని సమూలంగా తొలగించే
"గురువాక్కు"

- by కొత్త శంకర్ రెడ్డి , టీచర్





**తెలుసుకోకున్న ...**

బడికెళ్ళుటకు గొడవ చేయరాదు
తలిదండ్రి మాట తప్పరాదు
గురువుల మాట జవదాటరాదు
తెలుసుకోకున్న నీకు తెలివిరాదు

- బి.నవ్య, 9వ తరగతి



# పదాలు పలుకుదాం ఇలా...



K.SHANKAR REDDY, SA
ZPSS RAJESWARAPURAM


హాయ్ ఫ్రెండ్స్ ,

ఇంగ్లీష్ చదవడం వచ్చిన పిల్లలు వాటిని పలకడంలో తప్పులు చేస్తుంటారు. దానికి కారణం వాటిని పలకడం లో మెళుకువ తెలియక పోవడమే. ఈ శీర్షికలో మనం వాటి గురించి ప్రతి నెలా కొంత నేర్చుకుందాం........

ముఖ్యంగా ఇంగ్లీష్ పలికే ధ్వనులకు సంబంధించి PHONEME మరియు GRAPHEME అని రెండు పదాలుంటాయి. PHONEME అంటే SPEECH SOUND మరియు GRAPHEME అనగా WRITTEN REPRESENTATION OF SOUND. సాధారణంగా ఇంగ్లీష్ లో పలకడానికి మొత్తం దాదాపు 44 శబ్దాలున్నాయి.

తిరిగి వాటిని రెండు రకాలుగా విభజించవచ్చు. హల్లుల శబ్దం, అచ్చుల శబ్దం. గత నెలలో మనం హల్లులకి సంబంధించిన సౌండ్స్ కొన్ని చూశాం ........ మీరు వీటి ప్రకారం ప్రాక్టీస్ చేసి ఉంటారు. ఈ నెలలో మరి కొన్ని .... (గత సంచిక తరువాయి)


| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| /p/ | p<br>pig |  | pp<br>happy | | | | |
| /r/ | r<br>robot |  | rr<br>carrot | wr<br>wrong | rh<br>rhyme | | |
| /s/ | s<br>sun |  | ss<br>mess<br>ce<br>rice | c<br>circus<br>se<br>horse | sc<br>science | ps<br>psychology | st<br>listen |
| /t/ | t<br>tap |  | tt<br>batter | th<br>thomas | ed<br>tapped | | |
| /v/ | v<br>van |  | f<br>of | ph<br>stephen | ve<br>five | | |
| /w/ | w<br>web |  | wh<br>why | u<br>quick | o<br>choir | | |
| /y/ | y<br>yo-yo |  | i<br>opinion | j<br>hallelujah | | | |
| /z/ | z<br>zebra |  | zz<br>buzz<br>se<br>cheese | s<br>has | ss<br>scissors | x<br>xylophone | ze<br>maze |

| Sound | Common spelling | Spelling alternatives | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| /zh/ | s<br>treasure |  | si<br>division | z<br>azure | | | |
| /ch/ | ch<br>cheese |  | tch<br>watch | tu<br>future | ti<br>question | te<br>righteous | |
| /sh/ | sh<br>shark |  | ce<br>ocean<br>sci<br>conscience | s<br>sure<br>ti<br>station | ci<br>special | si<br>tension | ch<br>machine |
| /th/<br>(unvoiced) | th<br>thongs |  | | | | | |
| /th/<br>(voiced) | th<br>feather |  | | | | | |

మీ - శంకర్ రెడ్డి



# కథ చెపుతా..ఊ కొడతావా.....



మిత్రులారా! ఈ రోజుల్లో కథలు చెప్పేవారూ, వినేవారూ చాలా చాలా తక్కువైనారు. ముఖ్యంగా పిల్లలలో పఠనాశక్తి పెంచేందుకు కథలు ఎంతగానో ఉపయోగపడతాయని మా అభిప్రాయం. అందుకే ఈ శీర్షికలో పిల్లలు సొంతంగా రాసిన కథలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. తర్వాత సేకరించిన వాటికి ప్రాధాన్యం. ఐతే అవి సందేశాత్మకంగా గానీ, నీతి ప్రాధాన్యం కలవి గానీ అయి ఉండాలి.

ఈ నెల కథ ......



ఒక పక్షి చెరువులో నీళ్ళు తాగుతుంటే అక్కడ హటాత్తుగా ఒక చీమ నీళ్ళల్లో పడటం చూసింది. పాపం చిన్న చీమ నీళ్ళలో ఈద లేక కాళ్ళూ, చేతులు కొట్టుకుంటోంది.

జాలి పడి ఆ పక్షి చీమని ఎలాగైనా కాపాడాలి అనుకుంది. చుట్టు పక్కల వెతికి ఒక ఆకుని తీసుకొచ్చి చీమకు దగ్గరగా పడేసింది.

చీమ నీళ్ళలో కొట్టుకుంటూ ఎలాగోలా ఆకు అంచును పట్టుకుంది. చిన్నగా ఆకు మీదకి ఎక్కి, చెరువు వొడ్డు మీదకు చేరే దాకా ఆ ఆకుని గట్టిగా పట్టుకుంది. వొడ్డుకి చేరి పక్షికి కృతజ్ఞతలు తెలిపింది.

రోజులు గడిచాయి. కాలా క్రమేణా పక్షి చీమకు చేసిన సహాయం మర్చిపోయింది. కానీ చీమ మాత్రం గుర్తు పెట్టుకుంది.

ఒక రోజు అదే పక్షి చీమకి మళ్ళీ కనపడింది. పలకరిద్దామని దగ్గరికి వెళ్ళే సరికి, చెట్టు వెనుక ఒక మనిషి పక్షిని రాయితో కొట్టి చంపాలన్న ఉద్దేశంతో గురి చూసుకుంటూ కనపడ్డాడు. గబా గబా చీమ మనిషి కాలు ఎక్కి కూర్చుంది. సరిగ్గా రాయి విసరబోతున్న సమయం చూసి చీమ గట్టిగా మనిషిని కుట్టింది.

నొప్పితో మనిషి ఒక్కసారిగా అరిచాడు. అంతేకాదు గురి తప్పి రాయి కూడా అవతలెక్కడో పడి పోయింది.

మనిషి అరుపు విని పక్షి కూడా ఎగిరిపోయింది.

అలా చీమ పక్షి ప్రాణాలు కాపాడింది.

నీతి: మంచి వారు ఎపుడూ పొందిన సహాయాన్ని మరచిపోరు.




సేకరణ: వై.స్పందన, 10వ తరగతి.



**సూక్తి:** ఎవరైతే పిల్లలకు తల్లిదండ్రులకంటే బాగా జీవించడం నేర్పిస్తారో వారే గురువులు. గొప్ప జీవితాన్నిచ్చే కళ వారికి మాత్రమే సొంతం.






## మెదడుకు మేత



ఇక్కడ ఇచ్చే వాటికి సమాధానాలను పిల్లలే రాసే విధంగా అందరు టీచర్లు ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం.

జవాబులను 27వ తేదీలోగా పంపగలరు.



# స్టూడెంట్ కార్నర్



హాలో ఫ్రెండ్స్,

పిల్లలు తమ అభిప్రాయాలను నేరుగా చెప్పలేకపోవచ్చు. అలాగే కొందరు వారి అభిప్రాయాలకు ఇతరుల స్పందన ఎలా ఉంటుందో అని ఆలోచించే వారు ఉంటారు. ఈ శీర్షిక ద్వారా పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలుపగలరని మా నమ్మకం. అంతేకాక వారిలో తప్పులులేకుండా రాయాలనే జ్ఞానం పెరుగుతుంది.



హాయ్ ఫ్రెండ్స్,

మా బడి విడుదలైన "మాబడి" పుస్తకం నాకు చాలా బాగా నచ్చింది. ఎన్నో తెలియని విషయాలు తెలుసుకోగలిగాను. పుస్తకాన్ని చదువుతున్నంతసేపూ ఇంకా చదవాలనిపించింది. అన్ని సబ్జెక్టుల విషయాలున్నాయి. పజిల్ నాకు బాగా నచ్చింది. నేను ఈ సారి తప్పకుండా పజిల్ నింపుతాను. ఇందుకోసం కష్టపడుతున్న మా సార్లందరికీ నా కృతజ్ఞతలు.

\- వంశీ, 10వ తరగతి.



ఫ్రెండ్స్,

నేను 'మాబడి' పుస్తకాన్ని చదివాను. చాలా బాగా వుంది. అన్ని సబ్జెక్టులూ వున్నాయి. నాకు "ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక" అనేది బాగా నచ్చింది. పజిల్ నాకు అంతగా అర్థం కాలేదు. ఎందుకంటే నేను అటువంటిది ఎపుడూ చూడలేదు. మా సార్లు చాలా కష్టపడుతున్నారు. మళ్ళీ వచ్చే పుస్తకాన్ని కూడా చదువుతాను. నేను కూడా నా పుట్టిన రోజు నాడు అభిప్రాయం రాస్తాను.

\- సంజయ్, 8వ తరగతి.



హాయ్ ఫ్రెండ్స్,

మాబడి పుస్తకం నాకు బాగా నచ్చింది. అది ప్రతి నెలా వస్తుందని నాకు తెలియదు. మా సార్లు చెప్పితే నాకు చాలా సంతోషం వేసింది. నేను కూడా ఈ సారి కథ రాయడానికి ప్రయత్నిస్తాను. నేను నాకు తెలిసింది చెపుతున్నాను. ఏమీ అనుకోవద్దు. పుస్తకం బాగుంది. అందరూ చదవాలని కోరుకుంటున్నాను.

\- హైందవి, 6వ తరగతి.



ఫ్రెండ్స్ అందరికీ నమస్కారం,

అసలు నాకు మాగజైన్ అనగానే అర్థం కాలేదు. మాస పత్రిక అంతే కూడా తెలియదు.కానీ "మాబడి" పుస్తకాన్ని చదివిన తర్వాత నాకు అపుడు అర్థం అయ్యింది మాస పత్రిక అంతే ఏమిటో. మా బడి నుండి ప్రతి నెలా ఒక పుస్తకం వస్తుందంటే నాకు చాలా సంతోషంగా వుంది. ఇందులో నా ఫోటో చూసి మా అమ్మ నాన్నలు సంతోషించారు. నేను పజిల్ నింపాను. నాకు పజిల్ బాగా నచ్చింది.

\- సమీరా,10వ తరగతి



హాయ్,

"మాబడి పుస్తకంలో నా బొమ్మను చూసి మా అమ్మ నాన్నలు ఎంతో సంతోషించారు. నేను చేసిన ప్రయోగం గురించి పుస్తకంలో రాయడం నాకు ఆనందంగా వుంది. అప్పటినుండి మళ్ళీ మళ్ళీ ప్రయోగాలు చేయాలనిపిస్తుంది. అందర్నీ ప్రోత్సహించేదిగా వుంది మళ్ళీ పుస్తకం ఎపుడొస్తుందా అని ఎదురుచూస్తున్నా....

\- కల్యాణి, 7వ తరగతి.



డియర్ ఫ్రెండ్స్,

'మాబడి' పత్రిక నాకు బాగా నచ్చింది. పత్రిక అంతే నేను ఏమిటో అనుకున్నాను. మా బడి నుండి విడుదలైన పత్రికను మీరందరూ చూస్తున్నందుకు మాకు గర్వంగా వుంది. ఇందులో నాకు అన్నీ బాగా నచ్చాయి. నాకు అంతకుముందు తెలియని విషయాలు ఈ పుస్తకం ద్వారా తెలిసాయి. నాకు పజిల్ లో కొన్ని రాలేదు. ఈ సారి ప్రయత్నం చేస్తా.

\- మనోజ, 9వ తరగతి.

ఈ నెలలో ఈ పుస్తకం పై అభిప్రాయాలు చెప్పారు. ఇపుడిపుడే వారు వారి అభిప్రాయాలు చెప్పడానికి అలవాటు పడుతున్నారు. దయచేసి అందరూ సహృదయంతో గమనించగలరు. వచ్చే నెల నుండి పాఠకుల అభిప్రాయాలను కూడా ఇవ్వడం జరుగుతుంది.

